క్లుప్తంగా

వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి



సిరికొండ: వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని పందిమడుగు, చీమన్‌పల్లి, తాటిపల్లి, చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, పోత్నూర్, కొండాపూర్ గ్రామాల్లో వ్యవసాయ కూలీలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25నుంచి చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు దామోదర్, లింబాద్రి, కిషోర్, రమేష్, సాయారెడ్డి, అశోష్, ఎర్రన్న పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించాలి



ఇందల్వాయి: రాష్ట్రంలోని పేదలకు కనీస వసతులు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం తహసీల్దార్ వెంకట్‌రావుకి వినతిపత్రం అందజేశారు. పేదలకు కనీస అవసరాలైన విద్య, వైద్యం, నివాసం, ఉపాధిని ఉచితంగా అందజేయాలని కోరారు. నాయకులు ప్రశాంత్, సాయిలు, గంగరాజం, ప్రభాకర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు 'మాలల సింహ గర్జన' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న 'మాలల సింహ గర్జన' కార్యక్రమానికి జిల్లాలోని మాలలందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. నాయకులు నీరడి లక్ష్మణ్, కేశ్‌పల్లి రవి, సుంకరిమోహన్, పులిజైపాల్, అనంత్, బంగారు సాయిలు, విజయ్‌కుమార్, సిద్దం రాజేందర్, పద్మారావు, నల్ల బాల్‌రాజ్, చంద్రశేఖర్, ప్రభవజన్, మాడే శ్రీనివాస్, పాశంకుమార్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



నిజామాబాద్ సిటీ: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయాలని బీఎల్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కంఠేశ్వర్ శివారులోని సర్వే నెంబర్ 168లోగల సర్కారు స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. నాయకులు చంద్ర గౌడ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్, మౌనిక, జీజాబాయి, సమంతా, వాణి, ఉషా, పద్మిని పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌అర్బన్: నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సంస్థ ఇటీవల నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో జిల్లాలోని అమ్రాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా విద్యార్థులు మధుప్రియ, సాత్విక్ రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపికకావడంతో వారిని, డ్రాయింగ్ ఉపాధ్యాయులు తర్ల రమేష్, హెచ్ఎం సురేష్‌ను శనివారం డీఈవో అశోక్ అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించాలన్నారు. డీసీఈబీ సెక్రటరీ సీతయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు గడువు పొడిగింపు

సిరికొండ: పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి వచ్చే నెల 9వరకు గడువు పొడిగించినట్లు తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. అర్హులైనవారు డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఓటరు గుర్తింపు కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని రిజెక్ట్ అయిన వారు, కొత్తగా నమోదు చేసుకోదలచిన వారు వెంటనే నమోదు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- నగరంలో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ట్రాఫిక్, పోలీస్, మున్సిపల్ అధికారులతో సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ సిటీ : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. నగరంలోని బల్దియా కార్యాలయంలో శనివారం ఆయన ట్రాఫిక్, పోలీస్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతుందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రోడ్లు లేకపోవడం పెద్ద లోటన్నారు. ప్రధాన రహదారుల్లో వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాలన్నారు. రోడ్లమీద, ఫుట్‌పాత్‌లను ఆక్రమించేవారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషర్ దిలీప్‌కు సూచించారు. రద్దీ కూడళ్లలో రోడ్లమీద వ్యాపారాలు జరపకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తొలగించేందుకు అధికారులు శాశ్వత మార్గాలు అన్వేషించాలని ధన్‌పాల్ సూచించారు. ఈ అంశంపై ట్రాఫిక్, పోలీసు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా పనిచేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై ఆసక్తి చూపాలి



మోపాల్‌లో తీగ జాతి కూరగాయల సాగును పరిశీలిస్తున్న ముప్ప గంగారెడ్డి, రైతులు



కూరగాయల మార్కెట్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అధికారులు

మోపాల్: రైతులు కూరగాయల సాగుపై దృష్టిసారించాలని, ముఖ్యంగా తీగజాతి కూరగాయలకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విష్ణువర్ధన్‌రెడ్డి పందిరి పద్ధతిలో సాగు చేస్తున్న తీగ జాతి కూరగాయలు బీరకాయ, సోరకాయ పంటలను శనివారం ఆయన పరిశీలించారు. గంగారెడ్డి మాట్లాడుతూ.. కూరగాయల సాగు పట్ల యువ రైతులు ఆసక్తి చూపాలని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చని తెలిపారు. వినియోగానికి తగ్గట్టు పంట ఉత్పత్తి లేదని, ప్రతి రైతు కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

కూరగాయల మార్కెట్ స్థలం పరిశీలన

సుభాష్‌నగర్: నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లోగల కూరగాయల మార్కెట్ విస్తరణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. అంతకుముందు శ్రద్ధానంద్ గంజ్‌ను జేడీ మల్లేశం సందర్శించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ, ఈఈ గణేష్, సూపరింటెండెంట్ లాబన్, తదితరులు ఉన్నారు.

డ్వాక్రా సంఘాల సొమ్మును రికవరీ చేయాలి



మెప్మా అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఐద్వా ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ : డ్వాక్రా సంఘాల సొమ్మును సొంతానికి వాడుకున్న మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకొని, సొమ్ము రికవరీ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సుజాత డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు నగరంలోని మెప్మా కార్యాలయంలో పీడీ రాజేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సుజాత మాట్లాడుతూ... మెప్మాకు చెందిన కొందరు సీవోలు లావణ్య, సవితలు కొన్ని డ్వాక్రా సంఘ సభ్యుల నుంచి రుణాలు వసూలు చేసి బ్యాంక్‌లో జమచేయలేదన్నారు. తీసుకున్న డబ్బులకు రశీదులు కూడా ఇవ్వలేదని తెలిపారు. హమాల్‌వాడీ, నాందేవ్‌వాడీ, అంబేడ్కర్ కాలనీలకు చెందిన 13 సంఘాల నుంచి ఆర్పీలు మాధవి, కవిత, సవిత, జ్యోతిల సహాయంతో సీవోలు రూ.5లక్షల సొమ్ము స్వాహా చేశారని తెలిపారు. దీంతో సదరు డ్వాక్రా గ్రూపులకు ప్రస్తుతం రుణాలు రావడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి సదరు సీవోలు, ఆర్పీలపై చర్యలు తీసుకుని, సొమ్ము రికవరీ చేయాలని కోరారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం

నిజామాబాద్ అర్బన్: టీచర్ల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా పోరాటంలో భాగమైన పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. నగరంలోని పీఆర్టీయూ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేడు జిల్లా కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్‌లో నూతనంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులందరికీ సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు కిషన్, రవీందర్‌రెడ్డి, రచ్చ మురళి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ కాలేజీలను నియంత్రించాలి



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కాలేజీల ఆగడాలను నియంత్రించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలన్నారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ కాలేజీలు ర్యాంకుల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కార్పొరేట్ కాలేజీల్లో వెంటనే తనిఖీలు చేయాలని, నిబంధనలు పాటించని కాలేజీలను మూసివేయాలన్నారు. నాయకులు మహిపాల్, నశీర్, సమీర్, శివ పాల్గొన్నారు.

బంజారాలపై దాడులు ఆపాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మోపాల్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో లగచర్లలో బంజారాలపై దాడులు ఆపాలని ఆలిండియా బంజారా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మోపాల్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లగచర్ల ఘటనలో కలెక్టర్ స్వయంగా తనపై దాడి జరగలేదని ప్రకటించారని తెలిపారు. అయినా కూడా బంజారాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, లగచర్లలో గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అక్రమ అరెస్టులు ఆపాలని, కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ నాయక్, ఉపాధ్యక్షుడు రవి, రాహుల్, బంజారా నాయకులు పాల్గొన్నారు.

సైకియాట్రిక్ సమస్యలపై ప్రసంగం

నిజామాబాద్‌నాగారం: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఈనెల 21 నుంచి 24 వరకు భారత ప్రయివేట్ సైకియాట్రిక్ అసోసియేషన్ 25 వ వార్షిక జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 'సైకియాట్రిక్ సమస్యలు–నిర్వహణ' అంశంపై జిల్లాకు చెందిన సైకియాట్రిక్ ప్రొఫెసర్ ఆకుల విశాల్ ప్రసంగించారు. ఈసందర్భంగా విశాల్ ఆకులను నిర్వాహకులు సన్మానించారు.

తండా సమస్యలను పరిష్కరించాలి

ఇందల్వాయి: మండలంలోని గుట్టకింది తండా వాసుల సమస్యలు తీర్చాలని తండా పెద్దలు కోరారు. ఈమేరకు శనివారం వారు హైదరాబాద్‌లో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి, తండా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మోహన్ నాయక్, పరుశురామ్ నాయక్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని ఫరీన్ రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. హైదరాబాద్‌లో ఈ నెల 25న జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని పాఠశాలలో శనివారం అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, సతీష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..



డిచ్‌పల్లి: మండలంలోని ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అక్షయ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ దశరథ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఈనెల 23నుంచి 25వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినిని శనివారం పీడీ సంజీవ్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి



మోపాల్‌లో మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పార్టీ నాయకులు అన్నారు. సన్నరకం వడ్లు క్వింటాలుకు రూ.500 బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శనివారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తూ రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసిందన్నారు. అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. అనంతరం టపాసులు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి పెట్టారు. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రూరల్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు జక్రాన్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్ర పటాలకు పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు.



మెంట్రాజ్‌పల్లిలో..



మాధవనగర్‌లో..



జక్రాన్‌పల్లిలో...

ఆధ్యాత్మికం..

ఘనంగా సత్యసాయి జయంతి



ధర్పల్లి/నిజామాబాద్ రూరల్: నగరంలోని నాందేవ్‌వాడలోగల సత్యసాయి సేవా సమితి కార్యాలయంలో శనివారం సత్యసాయిబాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కటింగ్ చేశారు. అలాగే నగరంలోని కెనాల్‌కట్ట స్లమ్ ఏరియాలో అన్నదానం నిర్వహించారు. ధర్పల్లిలోని సత్యసాయి సేవాసదన్‌లో భక్తులు సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి, సత్యసాయి కీర్తనలను ఆలపించారు. సేవాసమితి, సేవాదళ్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో..



నగరంలో అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

పోతలింగన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని పెద్ద బజారులోగల పోత లింగన్న ఆలయంలో శనివారం మున్నూరుకాపు సంఘం శివాజీనగర్ ఆధ్వర్యంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు శంకర్, లక్ష్మణ్, లింగన్న, శ్రీనివాస్, సత్య నారాయణ, జగదీశ్వర్, ఆది శ్రీనివాస్, శంకర్, రామర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లలో కమిటేషన్ పేరున కోతలు విధించడాన్ని రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారి దశరథ్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు పెన్షనర్ల వద్ద నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బును తిరిగి పెన్షనర్ల ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు రాంమోహన్‌రావు, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చి రాజయ్య, నరేందర్, నీలంరెడ్డి తదితరులున్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని ప్రగతినగర్, కనుగంటి గార్డెన్ ప్రాంతంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు టౌన్–2 ఏడీఈ ప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,300	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,925		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	40	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బిర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

సాఫ్ట్‌బాల్ టోర్నీకి బయలుదేరిన జిల్లా జట్టు



నిజామాబాద్‌నాగారం : సాఫ్ట్‌బాల్ జూనియర్ బాలుర జట్టు రాష్ట్రస్థాయికి టోర్నీకి వెళ్లింది. మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర టోర్నిలో పాల్గొనుంది. క్రీడాకారులకు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగమోహన్ అభినందనలు తెలిపారు. జట్టుకు కోచ్, మేనేజర్లుగా నరేష్, సాయికుమార్, తిరుపతి వ్యవరించనున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ(తెలుగు)-10.30 10.20, దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30, లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20, 7.30, 10.30, జిబ్రా (తెలుగు) - 1.30, మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45, 3.00, 6.15, 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45, కనక మహాలక్ష్మీ (తెలుగు) - 1.30, క (తెలుగు) - 4.00, జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్ -4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00, 7.05, దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15, 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

సంక్షిప్తం

అర్గుల్‌కు ఫ్రీజర్ అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామానికి దాత ఏనుగు నర్సారెడ్డి తన తండ్రి ఏనుగు పెద్ద మల్లారెడ్డి జ్ఞాపకార్థం ఫ్రీజర్‌ను అందజేశారు. ఈసందర్భంగా దాతను గ్రామస్తులు సత్కరించారు. మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్, తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్‌కుమార్, ఏవో దేవిక, జీపీ కార్యదర్శి రాజేశ్వర్, వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, రఘుపతిరెడ్డి, కొక్కెర సుధాకర్, సాయన్న, గంగారాం, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వితరణ చేశారు. హెచ్ఎం పురుషోత్తమాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, పీఈటీ యాదగిరి, ఉపాధ్యాయ బృందం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ



మోపాల్: మోపాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లాంగ్ నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతినిధులు రామ్మోహన్, దయాకర్, రాజశేఖర్, అమర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిర్‌పూర్‌లో నో బ్యాగ్‌డే



మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ప్రాథమి క పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సంద ర్భంగా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల వస్తువులను తయారు చేశారు. ఆ వస్తువుల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశలోనే అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని హెచ్ఎం నాగమణి సూచించారు. ఉపాధ్యాయులు రాము, అనురాధ, సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.